


2 లో..

మాజీ మంత్రి దామోదర్ రెడ్డి అస్తికలు నిమజ్జనం

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

సోమవారం 06 అక్టోబర్ 2025 పేజీలు : 14

# వందే భారత్ ఎక్స్ప్రెస్‌లో ఏసీ వర్షం

## వందే భారత్ ట్రైన్ లో ఏసీ లీకేజి కారణంగా వాటర్ మీద పడి ప్రయాణికులు ఇబ్బంది

**నల్గొండ ఆక్టోబర్ 5 (ప్రజా జ్యోతి)**

తిరుపతి నుండి సికింద్రాబాద్ వెళ్లి వందే భారత్ ఎక్స్ప్రెస్ భోగి నెంబర్ సి14 ఏసీ లీకేజీ కారణంగా ఏసీ బోగీలో ప్రయాణికులపై వాటర్ పడి చాలామంది ఇబ్బంది పడ్డారు. రైల్వే ప్రయాణికులపై వాటర్ పడకుండా టిష్యూ పేపర్లు పెట్టిన రైల్వే సిబ్బంది. ఈ సందర్భంగా ప్రయాణికుడు పెరిక హరిప్రసాద్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వందే భారత్ ఎక్స్ప్రెస్ మెయింటెనెసులో చాలా లోపాలు ఉన్నాయి అని అన్నారు. సిబ్బంది నిర్లక్ష్య వైఖరి కొట్టొచ్చినట్లు కనబడుతుంది అని ఈరోజు వాటర్ లీకేజ్ వల్ల చాలామంది ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. అయినా ముందే భారత్ ఎక్స్ప్రెస్ రైలు ఇలాంటి సమస్యలు జరగడం చాలా ఇబ్బందికరమని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకొని ఈ యొక్క సమస్యని వెంటనే పరిష్కరించాలని ప్రయాణికులు కోరుకుంటున్నారు.



# పోలీస్ గ్రీవెన్స్ డే రద్దు

## జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నల్గొండ అక్టోబర్ 5(ప్రజా జ్యోతి)**

స్థానిక సంస్థలు ఎన్నికలు జడ్పిటిసి,ఎంపిటిసి, గ్రామపంచాయతీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్న దృష్ట్యా ప్రతి సోమవారం నిర్వహించాల్సిన గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల ప్రవర్తనా నియమావళి ముగిసిన తర్వాత తిరిగి యధావిధిగా ప్రతి సోమవారం పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని స్పష్టం చేశారు. అందువల్ల జిల్లాలోని ప్రజలు ప్రతి సోమవారం ఫిర్యాదులను సమర్పించే నిమిత్తం జిల్లా పోలీస్ కార్యాలయానికి రావద్దని విజ్ఞప్తి చేశారు.



# సోమవారం ప్రజావాణి రద్దు

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట కలెక్టరేట్,అక్టోబర్ 05(ప్రజాజ్యోతి):**

గ్రామపంచాయతీ,జడ్పిటిసి,ఎంపిటిసి,ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్న కారణంగా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఒక ప్రకటనలో తెలిపారు.గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి ముగిసిన తర్వాత ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.అందువల్ల జిల్లాలోని ప్రజలు ఫిర్యాదులను సమర్పించేందుకు ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి రావద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.



# సాగర్ కు స్వల్పంగా తగ్గిన వరద

## ప్రాజెక్టు క్రస్ట్ గేట్లు మూసివేత

## ప్రాజెక్టు జలవిద్యుత్ కుడి ఎడమ కాలువ ద్వారా

## కొనసాగుతున్న నీటి విడుదల

## జలాశయం నీటిమట్టం 587.50 అడుగులకు చేరుకుంది

**నాగార్జునసాగర్ అక్టోబర్ 5 (ప్రజా జ్యోతి)**

నాగార్జునసాగర్ జలాశయానికి స్వల్పంగా వరద నీరు,తగ్గడంతో ప్రాజెక్ట్ అధికారులు ఆదివారం సాయంత్రము క్రస్ట్ గేట్లను మూసివేశారు, ఎగువనున్న శ్రీశైలం ప్రాజెక్టు జలవిద్యుత్ కేంద్రాల ద్వారా నీటి విడుదల కొనసాగుతుంది,ఈ నేపథ్యంలో సాగర్ ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో 55,131,క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది ,సాగర్ ప్రాజెక్టు ప్రధాన జలవిద్యుత్,కుడి,ఎడమ కాలువల ద్వారా నీటి విడుదల కొనసాగుతున్నాయి. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులుకాగా ప్రస్తుత నీటిమట్టం 587.50,అడుగులుగా ఉంది.ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతం 305.8030, టీఎంసీల నీరు ప్రాజెక్టులో నిలువ ఉంది ,కుడి కాల్వ ద్వారా 10,040,క్యూసెక్కులు ఎడమ కాల్వ ద్వారా 8,896,క్యూసెక్కులు ,మెయిన్ పవర్ హౌస్ ద్వారా 33,495, క్యూసెక్కులు ఎస్ఎల్బీసీ ద్వారా 2400, క్యూసెక్కులు వరద కాలువ ద్వారా 300 క్యూసెక్కులు,నీటి విడుదల కొనసాగు తుంది, ప్రాజెక్ట్ నుంచి పూర్తిస్థాయి నీటి ల 55,131 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదలవు తుంది.



# ఉరి వేసుకోని యువతి ఆత్మహత్య



మానసిక క్షోభ తో మిర్యాలగూడ మండలం చింతపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని బుడ్డ తండా కు చెందిన బానోతు అనూజా (19) ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన ఆదివారం జరిగింది.

## ఉరి వేసుకోని యువతి ఆత్మహత్య

మిర్యాలగూడ, అక్టోబర్ 05,( ప్రజాజ్యోతి ):

మానసిక క్షోభ తో మిర్యాలగూడ మండలం చింతపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని బుడ్డ తండా కు చెందిన బానోతు అనూజా (19) ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన ఆదివారం జరిగింది. రూరల్ ఎస్ఐ లక్ష్మయ్య తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బానోతు దాసు చిన్న కూతురైన అనూజ హైదరాబాదులో ఓ సెల్ పాయింట్ లో పనిచేస్తుంది. దసరా పండుగ నిమిత్తం వారం రోజుల క్రితం ఇంటికి వచ్చిన అనూజ మానసికంగా బాధపడుతూ ఉంది. ఆదివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో సీలింగ్ ఫ్యాన్ కు చీరతో ఉరి వేసుకుని చనిపోయింది. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## సమాజ సేవ నే దేశసేవ : చిట్యాల ఆర్ఎస్ఎస్

ఘనంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు

దేశభక్తి, క్రమశిక్షణ, సేవా భావన రాష్ట్రీయ స్వయం సేవక్ మూలసూత్రమని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్ నల్గొండ విభాగ ప్రచారక్ కాచం సత్యనారాయణ అన్నారు. నల్గొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో ఆదివారం రోజున రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాచం సత్యనారాయణ మాట్లాడుతూ. 1925లో నాగపూర్‌లో డా. కేశవ్ బాలిరాం హెడ్గేవార్ స్థాపించిన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ నేటికి నూటేళ్ల పూర్తిచేసుకుని%ఎ% విజయయాత్ర సాగిస్తుందని అన్నారు. వంద సంవత్సరాల నుండి లక్షలాది స్వయంసేవకులను తీర్చిదిద్దిందని అన్నారు. ప్రతిరోజూ జరిగే శాఖల ద్వారా యువతలో దేశ సేవా కోసం చైతన్యం నింపుతుందని ,సమాజ సేవే దేశ సేవ" నినాదంతో ముందుకు సాగుతుందని, దేశ నిర్మాణంలో రాష్ట్రీయ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ కీలక పాత్ర పోషిస్తోందని ఆయన అన్నారు. శతాబ్ది ఉత్సవాల సందర్భంగా సేవా కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రదర్శనలు, దేశభక్తి పాటలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి మర్రి ప్రతాపరెడ్డి, గ్రామంలోని , స్వయం సేవకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండి..పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలనీ పిలుపునిచ్చిన ఎ- మాజీ నల్లమోతు భాస్కర్ రావు గారు..

మిర్యాలగూడ,

ఈ రోజు మిర్యాలగూడ టౌన్ రెడ్డికాలనీ బారాస పార్టీ కార్యాలయములో అడవిదేవులపల్లి మండల పార్టీ ఆధ్వర్యములో విస్తృత స్థాయి సమావేశము నిర్వహించారు.. ఇట్టి సమావేశానికి మిర్యాలగూడ మాజీ %మీూా% లు నల్లమోతు భాస్కర్ రావు గారు, గారు హాజరై అడవిదేవులపల్లి మండల,గ్రామ కమిటి కార్యకర్తలనుద్దేశించి ప్రసంగించారు.. ఈ సందర్బంగా భాస్కర్ రావు గారు మాట్లాడుతూ పార్టీ తరపున ఎవరినీ అభ్యర్థిగా నియమించిన అందరూ సమిష్టిగా కృషి చేసి పార్టీ అభ్యర్థిని గెలిపించాలని తెలిపారు.. ఈ ఎన్నికల నుంచి గ్రామా , మండల స్థాయిలో ఎటువంటి గ్రూపు, వర్గాలు లేకుండా పనిచేసి అత్యదిక సంఖ్యలో మన పార్టీ అభ్యర్థులు విజేతలు అవ్వడానికి కష్టపడాలని, ఎలాగు అధికార కాంగ్రెస్ పార్టీ పై ప్రజలు తిరగపడుతున్నారు కనుక వాళ్ళ గ్రామాలలో కనపడితే నిలదీసే పరిస్థితి ఉంది, ఎన్నికలలో ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్న ఈ ప్రభుత్వానికి తమ ఓటు ద్వారా బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు.. అనంతరం %దీ=ూ% వర్కింగ్ ప్రెసిడెంట్ గౌరవ తెలిసిందే,

## వాడపల్లి పవిత్ర సంగమ స్థలిలో.... మాజీ మంత్రి దామోదర్ రెడ్డి అస్తికలు నిమజ్జనం





మిర్యాలగూడ, అక్టోబర్ 05,( ప్రజాజ్యోతి ):

మాజీ మంత్రి,కాంగ్రెస్ సీనియర్ నేత రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి అస్థికలను ఆదివారం దామరచర్ల మండలంలోని వాడపల్లి వద్ద పవిత్ర కృష్ణ మూసీ నదుల సంగమ క్షేత్రంలో ఆయన కుమారుడు సర్వోత్తమ్ రెడ్డి, కుటుంబ సభ్యులు నిమజ్జనం చేశారు. ఇటీవల దామోదర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు ఆదివారం వాడపల్లి సంగమ క్షేత్రం చేరుకొని శాస్త్రోక్తంగా కార్యక్రమాలను నిర్వహించి అనంతరం మర బోటులో కృష్ణ మూసీ నదుల సంగమం వద్ద దామోదర్ రెడ్డి కుమారుడు సర్వోత్తమ్ రెడ్డి నిమజ్జనం చేశారు. కాంగ్రెస్ పార్టీకి నాలుగు దశాబ్దాల పాటు ఎంతో సేవ చేసి ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధికి కృషిచేసిన దామోదర్ రెడ్డి లేడన్న నిజాన్ని నమ్మలేకపోతున్నామని కాంగ్రెస్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో దామోదర్ రెడ్డి సోదరులు గోపాల్ రెడ్డి, కృష్ణారెడ్డి, సూర్యాపేట వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు పోతు భాస్కర్, దామోదర్ రెడ్డి మేనల్లుడు జెన్నారెడ్డి ప్రతాపరెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు, కోతి గోపాల్ రెడ్డి, ఎండి అంజాద్ అలీ, దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, అర్చకులు శ్రీరామ కవచం నాగయ్య శాస్త్రి, కాశీ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో.. తిప్పర్తి మండల స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం ఏర్పాటు

తిప్పర్తి

ఈ సమావేశంలో కంచర్ల మాట్లాడుతూ.. ప్రజల కోసం పార్టీ కోసం నమ్మకంగా పనిచేసే సమర్థులైన వ్యక్తులను పార్టీ అభ్యర్థులుగా... సూచించాలని, ఈ సందర్భంగా హాజరైన కార్యకర్తలను నాయకులను కోరారు.. గతంలో కొన్ని పొరపాట్లు జరిగిన మాట వాస్తవని, వారిని నమ్మి పార్టీ చేతుల్లో పెడితే తీరా అసెంబ్లీ ఎన్నిక సమయంలో వెన్నుపోటు పొడిచి పార్టీకి ద్రోహం చేశారని. ఈసారి అలా మోసపోకుండా పార్టీ నమ్మకమైన వ్యక్తులను అభ్యర్థులుగా నియమించుకోవాలని కోరారు. సత్తయ్య గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చలేక, ప్రజల్లో చులకన అయిందని, ఈ అవకాశాన్ని అందిపుచ్చుకొని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరారు.. ఇంకా ఈ సమావేశంలో... నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, తిప్పర్తి మాజీ జెడ్పిటిసి తండు సైదులు గౌడ్ మండల పార్టీ అధ్యక్షుడు పల్ రెడ్డి రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు లొడంగి గోవర్ధన్, గోదావరి గూడెం మాజీ ఎంపీటీసీ ఊట్కూరు సందీప్ రెడ్డి, తండు నరసింహ,, కందుల లక్ష్మయ్య, రైతు బంధు కమిటీ జిల్లా కమిటీ మాజీ సభ్యురాలు వనపర్తి జ్యోతి మహిళా అధ్యక్షురాలు కోట్రస్వరూప కంచర్ల విజయ, కొమ్ముగిరి, తదితరులతో పాటు భారీ ఎత్తున మండల ముఖ్య నాయకులు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా అలాయ్ బలాయ్ కార్యక్రమం

చిట్యాల :

నల్గొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో ఘనంగా అలాయ్ బలాయ్ (ఆత్మీయ ఆలింగనం) కార్యక్రమం చిట్యాల మిత్ర బృందం ఆధ్వర్యంలో నిర్వహించారు. మిత్ర బృందం లో పోకల దేవదాస్, మారుగోని ఆంజనేయులు గౌడ్, వనం వెంకటేశ్వర్లు, పొన్నం లక్ష్మయ్య, నారా బోయిన శ్రీనివాస్, బొబ్బలి రామ్ రెడ్డి, కలిసి ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్వకాలంలో దసరా పండుగ వచ్చిందంటే గ్రామాలలోని కుల మతాలకు అతీతంగా, అలాయి బలాయి కార్యక్రమాన్ని నిర్వహించుకునే వారని తెలియజేశారు. మన పూర్వ సంస్కృతిని సాంప్రదాయాలను కంప్యూటర్ యుగంలో కనుమరుగు అవుతున్న తరుణంలో ఇటువంటి సాంప్రదాయాలను ముందు తరాలకు తెలియజేయాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలియజేశారు.

## బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షులుగా సుక్క శ్రీకాంత్

వలిగొండ

బహుజన సమాజ్ పార్టీ (బిఎస్పీ) వలిగొండ మండల అధ్యక్షునిగా సుక్క శ్రీకాంత్ ను రెండవసారి నియమిస్తున్నట్లుగా జిల్లా అధ్యక్షులు గంధమల్ల లింగస్వామి తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులుగా ఎన్నికైన సుక్క శ్రీకాంత్ మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ నిర్మాణ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని వలిగొండ మండల అధ్యక్షునిగా రెండవ నియమించినందుకు జిల్లా అధ్యక్షులు గంధమల లింగస్వామికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిఎస్పి పార్టీ తరపున అన్ని స్థానాల్లో పోటీకి నిలిపి బలాన్ని నిరూపించాలని దీనికోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు.

## రాష్టియా స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యం లో భారీ ర్యాలీ.

కొండమల్లేపల్లి.

కొండమల్లేపల్లి మండల కేంద్రంలో పరమ పూజనీయ డాక్టర్ కేశవరావు బలి రామ్ హెడ్గేవార్ రాష్ట్రీయ స్వయం సేవ సంఘాన్ని 1925 లో విజయదశమి పర్వదినాన స్థాపించారు సమరసతతొ కూడిన సంఘటిత భారత నిర్మాణంలో నిమగ్నమైన సంఘం విజయదశమికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్నశుభ తరుణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఆత్మీయ హిందూ బంధువులకు ఎర్ర నర్సింగ్ తెలంగాణ ప్రాంత సహ కార్యవాహ మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రతి హిందువు సంఘటితం కావాలని పిలుపునిచ్చారు

# పదిలో వీడి ముప్పై ఏడు ఏళ్ల కలసి..

**ఆత్మకూర్ ఎం అక్టోబర్ 5(ప్రజా జ్యోతి)**



ఆత్మకూర్ ఎం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల 1987%-%88 బ్యాచ్ పూర్వ విద్యార్థులు శనివారం పిఎస్ గార్డెన్‌లో విశేషంగా సమ్మేళనం నిర్వహించారు.పదిలో వీడి ముప్పై ఏడు ఏళ్లకు మళ్లీ కలుసుకున్న పూర్వ విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ నవ్వులు, ఆలింగనాలు, స్నేహపూర్వక సంభాషణలతో కార్యక్రమాన్ని ఆనందోత్సవంగా మార్చారు."స్కూల్ బెంచ్‌లపై మొదలైన స్నేహం, ఈరోజు కూడా మన హృదయాల్లో జీవిస్తుంది" అని పలువురు భావోద్వేగంగా తెలిపారు. పాత మిత్రులను పలకరించుకుంటూ జీవిత ప్రయాణం ఎక్కడికి తీసుకెళ్లినా మనసులు ఒక్కటిగా ఉన్నాయని చెప్పారు.కార్యక్రమంలో ఏనుగు కరుణాకర్ రెడ్డి,పారుపెల్లి బాలకృష్ణ,బొబ్బల ఇంద్రారెడ్డి,గుండెగాని అయిలయ్య గౌడ్, తుమ్మల సత్తిరెడ్డి,బుర్ర యాదగిరి గౌడ్,నాగం సత్తిరెడ్డి,బట్టు సుధాకర్, నోముల అనంతరెడ్డి, దిగోజు దయాకర్, నోముల నరసింహారెడ్డి, దంతూరి వెంకటేశం, బూరుగు జయమ్మ, తవిటి కుసుమకుమారి, విజయనిర్మల, వై %ఉ% ఎం అరుణ, నాగుల కొండల్ రావు, చిన్నం స్వామి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు సమూహ ఫోటోలు దిగుతూ, "జ్ఞాపకాలతో నిండిన ఈ రోజు మళ్లీ బాల్యం గుర్తు చేసింది" అని పేర్కొన్నారు.స్నేహం ఎప్పటికీ చిరస్థాయి వరకు ఇలానే ఉండాలని పలువురు మిత్రులు మాట్లాడారు..

# మొహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్రపై నిర్వహించే రాత పరీక్ష పోస్టర్ ఆవిష్కరణ



**భువనగిరి,సెప్టెంబర్ 5**

(ప్రజాజ్యోతి)భువనగిరి పట్టణంలోని స్థానిక జలీల్ పుర మస్జీద్ వద్ద మజీద్ కమిటీ ఆధ్వర్యంలో మహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్ర పై నిర్వహించే రాత పరీక్ష పోస్టర్ను మజీద్ కమిటీ అధ్యక్షుడు ఇక్బాల్ చౌదరి ఆవిష్కరించారు.ఈసందర్భంగా నిర్వాహకులు కమిటీ అధ్యక్షుడు ఇక్బాల్ చౌదరి సుజావుద్దీన్ మాట్లాడుతూ యువత కు,మహమ్మద్ ప్రవక్త యొక్క జీవిత చరిత్ర పై అవగాహన కల్పించడం మరియు వారి సూత్రాలను యువతకు తెలియజేయ డానికి వ్రత పరీక్ష నిర్వహిస్తు న్నామని వారు ఈసందర్భంగా అన్నారు మొహమ్మద్ ప్రవక్త సందేశాన్ని ప్రతి యువత తెలుసుకొని వారు సూచించిన మార్గాలను ఎంచుకొని సమాజ శ్రేయస్సు కోసం పాటుపడాలని వారన్నారు.ఈ పరీక్షలో పదో తరగతి ఇంటర్మీడియట్ డిగ్రీ చదువుతున్న బాలురు బాలికలు,పాల్గొనవచ్చు అని ఆసక్తి గలవారు ఈనెల 10 వరకు తమ పేర్లను నమోదు చేసుకోవాలని వారన్నారు. ఈనెల,11 శనివారం రోజున ఉదయం,10 నుండి 11 గంటల వరకు స్థానిక ఖదీమ్ జామియా,ఇస్లామీయ అరబియా జలీల్ పురాలో రాత పరీక్ష ఉంటుందని వారు తెలియజేశారు,ఈ పరీక్షల్లో మొదటి బహుమతి 5 వేల రూపాయలు, రెండవ బహుమతి 3వేల రూ /మూడవ బహుమతి 2వేల రూపాయలు అందజేస్తామని వారు తెలియజేశారు.మరింత వివరాలకు 9390993166, 9515932347,964009 3174,9515585446 ఈ నంబర్లపై సంప్రదిం చవచ్చని వారు కోరారు.ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారుడు అబ్దుల్ మతిన్ కమిటీ సభ్యులు ఎండీ ముస్తఫా అబ్దుల్ ఖదీర్,నాసర్ వహీద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తి దైవసమానం - సరస్వతీ విద్యాలయంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**ఆత్మకూరు ఎం అక్టోబర్ 5 (ప్రజా జ్యోతి)**



ఆదివారం సరస్వతీ విద్యాలయం పాఠశాలలో అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ పంజాల నర్సయ్య, కరస్పాండెంట్ తొర్ర విష్ణు ను మాజీ సర్పంచ్ బీసు చందర్ గౌడ్, మోత్కూరు డైరెక్టర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం దశరథ, మాజీ సర్పంచ్ లగ్గాని రమేష్ శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు ఉపాధ్యాయ వృత్తి దైవసమానమని, విద్యార్థుల భవిష్యత్ తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అపూర్వమని పేర్కొన్నారు. సరస్వతీ విద్యాలయం ప్రిన్సిపాల్ పంజాల నర్సయ్య ఆదర్శంగా తీసుకుని విద్యారంగంలో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు ప్రముఖులు పాల్గొన్నారు.

# కుమ్మరి సంఘం యూత్ జిల్లా కమిటీ ఎన్నిక..

## జిల్లా అధ్యక్షులు గా జీవిలికపల్లి వెంకట్..

## జిల్లా ప్రధాన కార్యదర్శిగా జాగిల్లపురం మహేష్..

**భువనగిరి అక్టోబర్ 5**

(ప్రజాజ్యోతి)యాదాద్రి భువనగిరి జిల్లా కుమ్మరి సంఘం యువజన విభాగం కమిటీని జిల్లా6 కేంద్రంలోని ఎస్ ఎల్ ఎన్ ఎస్ ఏకగ్రీవంగా, ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులు గా ఆలేరు నియోజకవం





ర్గంలోని మొట మోండూరు గ్రామానికి చెందిన జీవిలిక పల్లి వెంకట్ జిల్లా ప్రధాన. కార్యదరి ్శగా తుర్కపల్లి మండలంలోని పల్లెపహాడ్ గ్రామానికి చెందిన జి జాగిల్లపురం మహేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ తమ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశంజిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఓరుగంటి గోపాల్ దరిపెల్లి ప్రవీణ్ లకు తమ కృతజ్ఞతలు తెలిపారు. కుమ్మరి సంఘం యువజన విభాగం సభ్యలను ఒక్క తాటిపై,తెచ్చి కుమ్మరి సంఘం సమస్యలపై పోరాటం చేస్తామన్నారు.రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని పార్టీలు యువతకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.కుమ్మరులను బిసి బి నుండి బిసి ఎ లోకి మార్చాలని ప్రభుత్వాన్ని కోరారు. యువత అన్ని రంగాలలో ఎదుగుతేనే అభివృద్ధి సాధ్యమన్నారు. ఎంపీటీసీ జెడ్పిటిసిఎన్నికలలో అవకాశము న్నచోట యువత పోటీలోకి దిగాలని సూచించారు.

# యువకుడు అదృశ్యం

**మిర్యాలగూడ అక్టోబర్ 05,( ప్రజాజ్యోతి ):**



పట్టణంలోని షాబునగర్ కి చెందిన షేక్ ముజీబ్ (23) అనే యువకుడు కనిపించకుండా పోయినట్లు అతని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు వన్ టౌన్ ఎస్ఐ సైదిరెడ్డి ఆదివారం తెలిపారు. ఈనెల 1వ తారీఖున ఇంట్లో స్వల్ప వాగ్వాదం జరగటంతో బయటికి వెళ్లిపోయాడని అప్పటినుంచి ఇంటికి తిరిగి రాకపోవడంతో, బంధువుల ఇల్లు, చుట్టుపక్కల గ్రామాల్లో వెతికిన ఆచూకీ లభించకపోవడంతో అతని భార్య పోలీసులకు ఫిర్యాదు చేసిందని,ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఆచూకీ తెలిసినవారు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

## లోటస్ టెంపుల్ ప్రధాన కార్యదర్శి గా ఎన్నకైనా ఉప్పల రమేష్ కు సన్మానం

రాజాపేట అక్టోబర్ 5 (ప్రజా జ్యోతి) రాజాపేటకు చెందిన ఉప్పల రమేష్ యాదగిరిగుట్ట శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి నిత్యాన్న సత్ర సంఘం, లోటస్ టెంపుల్ కు ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఆదివారం రాజపేటలో రాజపేట జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సత్కరించి



అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని సత్కారాలు పొందాలని, భక్తులకు సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ అసోసియేషన్ నాయకులు పెంట రమేష్,గొట్టిపాముల నరసింహులు, కనకుంట్ల శేఖర్, బిర్రు శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కోదాడ బస్టాండ్ లో భారీగా ప్రయాణికుల రద్దీ



**కోదాడ టౌన్, అక్టోబర్ 05 (ప్రజా జ్యోతి):**

దసరా పండుగ సందర్భంగా కోదాడ ఆర్టీసీ బస్టాండ్ ప్రయాణికులతో కిక్కిరిసింది. ఉదయం నుంచి ప్రయాణికుల తాకిడి పెరగడంతో సరిపోను బస్సులు అందక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. దసరా పండుగ ముగియడంతో వివిధ గ్రామాల నుంచి వచ్చిన వారు తిరుగు ముఖం పట్టడంతో ప్రయాణికులు గంటలు తరబడి బస్సుల కోసం చంటి పిల్లలతో వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొన్నది. ముఖ్యంగా ఖమ్మం, మిర్యాలగూడ రూట్లలో వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.



# నిరుపేద కార్మికుల సంక్షేమం కోసం కృషి చేసిన నాయకుడు కాకా - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

**మిర్యాలగూడ, అక్టోబర్ 05,( ప్రజాజ్యోతి ):**



నిరుపేద కార్మికుల సంక్షేమం కోసం జీవితాంతం కృషి చేసిన నాయకుడు మాజీ నిరుపేద కార్మికుల సంక్షేమం కోసం జీవితాంతం కృషి చేసిన నాయకుడు మాజీ కేంద్ర మంత్రి గడ్డం వెంకట స్వామి (కాకా) అని అన్నారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్). కాకా జయంతి సందర్భంగా ఆదివారం పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక కార్మిక ఉద్యమాలలో ప్రత్యక్ష పోరాటం చేసిన వ్యక్తి కాకా అని అన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజల్లో వెలుగులు నింపిన వ్యక్తి కాకా అని అన్నారు. హైదరాబాదులోని ఎంతోమంది కార్మికులకు నిరుపేదలకు బస్తీలు కట్టించి వారి హృదయాల్లో దేవుడిగా కొలువై ఉన్న వ్యక్తి కాకా అని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి సేవ చేస్తూ పార్టీ అభివృద్ధికి ఎంతగానో కృషి చేసిన వ్యక్తి కాక అని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజు, కోడి రెక్క శౌరి తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం అభ్యర్థులను గెలిపించండి

**సంస్థాన్ నారాయణపురం,**




అక్టోబర్ 05, (ప్రజాజ్యోతి) : త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యుడు జి శ్రీనివాసచారి ప్రజలను కోరారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం సిపిఎం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిపిఎం పార్టీ నిరంతరం ప్రజల కోసం పోరాటాలు చేస్తున్నదని తెలిపారు. ఈ ప్రాంతంలో సాగునీటి నీ అందించాలనే ఉద్దేశంతో రాచకొండ ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేయాలని అనేక పోరాటాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. త్రిబుల్ ఆర్ భూ బాధితుల కోసం ప్రజల తరపున ఎన్నో ఉద్యమాలను నిర్వహిస్తున్నదన్నారు. ఇవే కాకుండా పేదలకు ఇండ్లు ఇళ్ల స్థలాలు రేషన్ కార్డులు పెన్షన్లు సంక్షేమ పథకాల అమలు కోసం ప్రభుత్వంతో పోరాడుతున్నదన్నారు. నిరంతరం ప్రజల కోసం పనిచేసే సిపిఎం పార్టీ అభ్యర్థులను ప్రజలు గుర్తించి త్వరలో జరిగే ఎన్నికల్లో గెలిపించాలని శ్రీనివాసచారి కోరారు. సీనియర్ నాయకుడు తుమ్మల నర్సిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కమిటీ సభ్యురాలు మల్లేపల్లి లలిత, సిపిఎం మండల కార్యదర్శి దోడ యాదిరెడ్డి, సిఐటియు జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి, సీనియర్ నాయకుడు సుర్కంటి శ్రీనివాస్ రెడ్డి, మండల నాయకులు చింతకాయల నరసింహ, చాడా నరసింహ, శివశట్టి లాలయ్య, రాచకొండ కృష్ణ, కుక్కుడాల మంగమ్మ, బత్తుల వెంకటేశం ,కర్నాళ భిక్షం, దౌల జంగయ్య, శాఖ కార్యదర్శిలు పంకర్ల యాదయ్య, సుక్క స్వామి, సురవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విశ్వభారతి విద్యానిలయం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 05(ప్రజాజ్యోతి):**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని విశ్వభారతి విద్యానిలయంలో 1999- 2009 మధ్య ఒకటి నుండి పదవ తరగతి వరకు చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం జిల్లా కేంద్రంలోని త్రిబుల్ ఆర్ ఫంక్షన్ హాలులో ఘనంగా నిర్వహించారు.ఎన్నో ఏళ్ల తర్వాత కలుసుకున్న వారంతా ఆత్మీయంగా పలకరించుకొని భావోద్వేగానికి లోనయ్యారు.నాటి విద్యార్థులంతా నేడు వివిధ ఉన్నత స్థాయిలలో ఉండటం పట్ల ఆనంద వ్యక్తం చేశారు.తమ స్థితిగతులను ఒకరినొకరు అడిగి తెలుసుకొని నాటి జ్ఞాపకాలను పంచుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల తర్వాత తామంతా ఒకచోట కలుసుకోవటం ఆనందంగా ఉందన్నారు. విద్యతోనే ఉన్నత స్థాయికి ఎదగవచ్చుని అన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు.ఈ వేడుకలో పాల్గొన్న వారికి జ్ఞాపికలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రవీణ్, రాజేష్,కిరణ్, వెంకటేష్,నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



# దేవుళ్ల వేషధారణలతో దుర్గామాత శోభాయాత్ర నిర్వహించిన హనుమాన్ యూత్





**కోదాడ టౌన్, అక్టోబర్ 05 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణంలో ఉత్తమ్ పద్మావతి నగర్ లో ఉన్న హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో దుర్గామాత శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ రూపాలతో దేవుళ్ళ వేషధారణలతో శోభ యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా హనుమాన్ యూత్ అధ్యక్షులు ప్రముఖ బిల్డర్ కొండా రాంబాబు మాట్లాడుతూ... గత మూడు సంవత్సరాల నుంచి, దుర్గామాత శరన్నవరాత్రులను నిర్వహిస్తున్నట్టు వారు తెలిపారు. ఉత్తమ్ పద్మావతి నగర్ నుంచి రంగా థియేటర్ చౌరస్తా వరకు దుర్గామాత శోభాయాత్రను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు, సీతారాములు, ప్రసన్నకుమార్, సతీష్, అంజి, వీరేందర్, గోవింధ్ తదితరులు కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న గ్రామ యువత

నాంపల్లి,అక్టోబర్,05(ప్రజాజ్యోతి):మండలంలోని వడ్డేపల్లి లో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదం పాఠకులకు విధితమే... తుంగపాడ్ గ్రామానిక్ చెందిన గుణబోయిన సాలయ్య రోడ్డు ప్రమాదానికి గురై, ఈ ఘటనలో తీవ్ర గాయాలయ్యాయి.వెంటనే చికిత్స కొరకు హైద్రాబాద్ లోని ఓవైసీ హాస్పిటల్ కు తరలించారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్నారు. ఆదివారం విషయం తెలుసుకున్న గ్రామ యువత ప్రమాదానికి గురైన సాలయ్య ను పరామర్శించి, మేమున్నామంటూ మనోధైర్యం కల్పించారు. అనంతరం తన కుటుంబ సభ్యులకు వైద్య ఖర్చుల నిమిత్తం తమ వంతుగా 84,000 రూపాయలు ఆర్థిక సాయంగా అందజేశారు. యువత ఒక్కటై గ్రామంలో ఆదర్శంగా నిలుస్తున్న యువతను పలువురు అభినందించారు.



# శ్రీ వాసవి సేవాసమితి ద్వారా సామాజిక సేవలు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 05(ప్రజాజ్యోతి):**

సూర్యాపేట జిల్లాలో మొట్టమొదటి సారిగా శ్రీ వాసవి సేవాసమితి ద్వారా సామాజిక సేవలు నిర్వహిస్తున్నట్లు శ్రీ వాసవి సేవాసమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం తెలిపారు.ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సాయి నగర్ లో గల శ్రీ వాసవి ఎన్ క్లేవ్ లో గల శ్రీ వాసవి సేవాసమితి జిల్లా కార్యాలయము లో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొమ్మిది సంవత్సరాల క్రితం వనపర్తిలో పూరి సురేష్ ఏర్పాటు చేసిన శ్రీ వాసవి సేవాసమితి ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ఎన్నో సామాజిక సేవలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రపంచ వ్యాప్తంగా వ్యాపించిన కరోనా సమయం లో ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు సుమారు 50 వేల మందికి ఆనందయ్య మందు పంపిణీ చేసినట్లు తెలిపారు. మొట్టమొదటి సారిగా సూర్యాపేట జిల్లా లో శ్రీ వాసవి సేవాసమితి ద్వారా పేద ఆర్యవైశ్యుల తో పాటు అన్ని వర్గాల ప్రజలకు సేవ లు అందించ



నున్నట్లు తెలిపారు.నేటి యువత స్వచ్ఛంద సంస్థ లో సభ్యులు గా చేరి సమాజ సేవలో భాగస్వామ్యం కావాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమం లో శ్రీ వాసవి సేవాసమితి సభ్యులు సోమ ప్రవీణ్,శ్రీరంగం రమేష్,తోట అరుణ్ కుమార్, అనంతుల రాజేశ్వర్, దేవరశెట్టి నాగరాజు,కొండా అనిల్ కుమార్,చందా రాజశేఖర్, కుంచపర్తి రాజశేఖర్,తాటిశెట్టి హనుమంతు,కలకోటి నరసయ్య తదితరులు ఉన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 05(ప్రజాజ్యోతి):**

సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని సాహితి హైస్కూల్ కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం శ్రీ గ్రౌండ్ హోటల్ లో వైభవంగా నిర్వహించారు. 1995-1996లో చదువుకున్న పూర్వ విద్యార్థులు దాదాపు 30ఏళ్ల తర్వాత కలుసుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.ఈ మేరకు ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకొని యోగక్షేమాలు తెలుసుకున్నారు.చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు.చదివిన బడి,పరిసరాలను చూసి భావోద్వేగానికి గురయ్యారు.నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ,చదువుతో ఈరోజు వివిధ స్థాయిల్లో ఉన్నామని తెలిపారు.ఈ మేరకు తమకు పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జెల్లా ప్రసాద్,అప్పటి ఉపాధ్యాయులు శ్రీనివాస్,నాగార్జున,శ్రీనివాస్ విజయలక్ష్మి,శ్రీనివాస్, ఎలిజబెత్,సంగీత,వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరు పిచ్చయ్యకు వరల్డ్ అవార్డు అందుకున్న సందర్భంగా సన్మానించిన కళాకారులు

**మఠంపల్లి అక్టోబర్ 5 ప్రజా జ్యోతి**

హైదరాబాద్ కళాభారతి సిటీ కల్చరల్ సెంటర్ లో కవితా నాయుడు మ్యూజికల్ మెగా ఈవెంట్ కార్యక్రమానికి అతిథిగా మఠంపల్లి మండల కేంద్రానికి చెందిన కళా ప్రపూర్ణ నట శ్రీ గుంటి పిచ్చయ్యకు ఇటీవల గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించినందుకు అతిథిగా ఆహ్వానం ఆహ్వానించి ఘనంగా సత్కరించారు.ఈవెంట్ ఆర్గనైజర్ కవితా నాయుడు మాట్లాడుతూ డాక్టర్ గుంటి పిచ్చయ్య కళారంగానికి విశిష్ట సేవలను అందించారని కొనియాడారు.ఒకవైపు ఉద్యోగ రీత్య బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించి మరోవైపు కళారంగానికి విశిష్ట సేవలు అందిస్తున్నారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అమృత శ్రీ వర్షిని సాంస్కృతిక సేవా సంస్థ అధ్యక్షులు స్వర శ్రీ డాక్టర్ పేట్లు కొండలరావు తో పాటు సమస్త అధ్యక్షులు కవితా నాయుడు గాయని గాయకులు వెంకీ మ్యూజికల్ ఈవెంట్ ఆర్గనైజర్ వెంకీ పావని రాజేష్ రణధీర్ రేఖ సాగర్ యోగా టీచర్



సింగర్ సరస్వతి అనిత రుద్ర, ఆర్టీసీ కండక్టర్ గా విధులు నిర్వహిస్తున్నటువంటి రజిని తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ అవార్డు రావడం పట్ల ఆర్గనైజర్స్ సింగర్స్ తో పాటుగా రాజకీయవేత్తలు ప్రముఖ వ్యాపారవేత్తలు హర్షం వ్యక్తం చేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించండి

## బిజెపి ఎస్టీ మోర్చా నాయకుడు బానోతు రంగ నాయక్



**మఠంపల్లి అక్టోబర్ 5 ప్రజా జ్యోతి**

మఠంపల్లి మండలంలో స్థానిక జడ్పీటీసీ,ఎంపీటీసీ సర్పంచ్ ఎలక్షన్ లో బిజెపి అభ్యర్థులు లను భారీ మెజారిటీ తో మండల ప్రజలు గెలిపిస్తారని బిజెపి జిల్లా ఎస్టీ మోర్చా నాయకులు బానోతు రంగా నాయక్ ఆదివారం విలేకరుల సమావేశం మాట్లాడుతూ అన్నారు.గ్రామపంచాయతీ కి వచ్చే నిధులు 100%కేంద్రం ప్రభుత్వం నుండి అవి గ్రామంలో శానిటేషన్,విధి లైట్లు,డప్పింగ్ యాడ్,రోడ్లు వివిధ మౌలిక సదుపాయాలు మొత్తం కేంద్రం ప్రభుత్వం 15 వ ఆర్థిక సంఘం ద్వారా డైరెక్ట్ గ్రామపంచాయతీ కీ వస్తుంది అని అన్నారు.అలాగే ఇప్పుడు వరకు కేంద్రం నుండి మన మండలం లో పీఎం ఉజ్వల యోజన కింద సుమారుగా 10000 వేల పైన ఉచితంగా గ్యాస్ కనెక్షన్ పంపిణీ చేయడం జరిగింది.అలాగే పీఎం కిసాన్ సామాన్ నిధి పథకం కింద సుమారుగా మండలంలో 15000 వేల రైతులు ప్రతి సంవత్సరం పెట్టుబడి కింద 6000 వేల రూపాయలు కేంద్రం గవర్నమెంట్ నిర్దిష్ట సమయంలో రైతులకు నేరుగా ఖాతాలో జమా చేయడం జరిగింది అని అన్నారు.ఇంకా అనేక పథకాలు మండల ప్రజలు లబ్ది పొందారు అవి పీఎం ఆవాష్ యోజన కింద 5000 వేల పై చిలుకు ఇల్లు లేని పేద,మధ్య తరగతి కుటుంబాలకు ఎల్1 లిస్ట్ కింద పీఎం ఆవాష్ యోజన కింద ఇల్లు మంజూరు అవినవి అన్నారు.రైతులకు యూరియా సబ్సిడీ ద్వారా మొత్తం కేంద్రం ఇస్తుదని అన్నారు.ఆలా చెప్పుకుంటూ పోతే అనేక పథకాలు ఇస్తున్నారన్నారు.గ్రామ పంచాయతీ అభివృద్ధి కొరకు పూర్తిగా కేంద్ర నిధులు వస్తున్నాయని అన్నారు.మండల ప్రజలు ఈ సారి మోడీ నాయకత్వాన్ని బలపరిచి బిజెపి ఓటు వేసి బిజెపి అభ్యర్థులు భారీ మెజారిటీ గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేసారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడొచ్చినా సిద్ధంగా ఉండాలి : బి. ఆర్. ఎస్. వి రాష్ట్ర ఉపాధ్యక్షులు డా: తుంగ

**రాజాపేట అక్టోబర్ 5 (ప్రజా జ్యోతి)**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఆలేరు నియోజకవర్గం రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలో బిఆరెస్ పార్టీ మండల, గ్రామ ముఖ్య నాయకులతో బి. ఆర్. ఎస్. వి. రాష్ట్ర ఉపాధ్యక్షులు డా: తుంగ బాలు మాట్లాడారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పనిచేయాలని, గ్రామ స్థాయి నుండి ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలతో మమేకం కావాలని నాయకులకు సూచించారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో భరోసా కార్డు ప్రజలకు ఇస్తే కాంగ్రెస్ పాలనలో బాకీ కార్డు ఇచ్చిందన్నారు. తెలంగాణలో యువత, విద్యార్థులు,ౖతులు,వ ుహిళలు,కార్మికులు అన్ని వర్గాలను కాంగ్రెస్ బాకీ కార్డుతో మోసం చేసిందని,నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు బాకీ..విద్యార్థినులకు స్కూటీ బాకీ,విద్యా భరోసా కార్డు కింద 5 లక్షలు బాకీ,జాబ్ క్యాలెండర్ బాకి,రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఇంటికి కాంగ్రెస్ బాకీ కార్డును ప్రజల్లోకి తీసుకువెళ్లాలని బిఆర్ఎస్ పార్టీ నిర్ణయం తీసుకుందన్నారు. రాబోయే ఎన్నికల్లో బిఆరెస్ పార్టీ బలాన్ని మరింత పెంచేందుకు సమష్టిగా పనిచేసి, పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు అహర్నిశలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండలం పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు పల్లె సంతోష్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు కొండం రాజు గౌడ్ ,రామిండ్ల నరేందర్ ,పల్లె ప్రవీణ్ గౌడ్, కటకం పెద్ద వెంకటేష్, కటకం చిన్న వెంకటేష్, కటకం స్వామి, పులి శ్రీకాంత్ , నల్ల అశోక్ , దొంకేనా మహేందర్, కలకుంట్ల పోచయ్య, కటకం నాగభూషణ్, మిట్ట వేణు పార్టీ గ్రామ శాఖ నాయకులు పాల్గొన్నారు.



# కుమ్మరులు కులస్తులు రాజకీయంగా ఎదగాలి

**గుండాల అక్టోబర్ 05(ప్రజా జ్యోతి):**



గుండాల మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర కులస్తుల సర్వసభ సమావేశం ఆదివారం నిర్వహించారు ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర కుమ్మర కులస్తుల సంఘం అధ్యక్షులు నడికుడి జయంతి రావు పాల్గొని మాట్లాడుతూ కుమ్మరులు అంటే ఓటు బ్యాంకు కాదు రాజకీయం కూడా చేయగలరు రేపు జరగబోయే ఎన్నికలలో కుమ్మరులు కులస్తుల తమ ఐక్యతతో పోరాటం చేసి రాజకీయంగా స్థిరపడాలని అన్నారు ఏ ప్రభుత్వం వచ్చిన కుమ్మర కులస్తులకు చేసింది ఏమి లేదని ఎలక్షన్ల ముందు మాయమాటలు చెప్పి మన ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం తర్వాత మనల్ని మర్చిపోవడం జరుగుతుందని కుమ్మర కులస్తులు విద్య ఉపాధితో పాటు రాజకీయంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో గుండాల మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు గుండాల మండల కుమ్మర సంఘం మండల అధ్యక్షులుగా ఎలగందుల నవీన్ ప్రధాన కార్యదర్శిగా పాలబిందెల సత్తయ్య కోశాధికారిగా ఎలగందుల వీరస్వామి ఉపాధ్యక్షులు ఎలగందుల మల్లయ్య గౌరవాధ్యక్షులు కొలిచేలిమి అబ్బాయా వృత్తి విభాగం రాజకీయ విభాగం పాలబిందెల లక్ష్మయ్య ప్రచార కార్యదర్శి ఎలగందుల వేణు ఉద్యోగ విభాగం రావులకొల్లు ప్రశాంత్ లీగల్సేల్ విభాగం ఎలగందుల శ్రీధర్ ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్కాజిగిరి దయానంద్ కోశాధికారి అనంత రాజలింగం యాదాద్రి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఓరుగంటి గోపాల్ ప్రధాన కార్యదర్శి ధర్పల్లి ప్రవీణ్ కుమార్ ఆంజనేయులు గుమ్మడవెల్లి భాస్కర్ రాష్ట్ర వృత్తిదారుల ప్రధాన కార్యదర్శి గంగాధర్ జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# మిల్లర్స్ నూతన కార్యవర్గానికి ఘన సన్మానం

**మిర్యాలగూడ, అక్టోబర్ 05,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని మండలంలోని దాక్షాయిని ఫుడ్ ప్రోడక్ట్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కర్ణాటి రమేష్ హాజరయ్యారు. నూతనంగా ఎంపికైన వారిని పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించి,అభినందించారు . ఈ కార్యక్రమంలో నూతన అసోసియేషన్ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, కార్యదర్శులు భోగవల్లి వెంకటరమణచౌదరి, ఉపాధ్యక్షుడు గోళ్ల రామ శేఖర్, కోశాధికారి గందె రాము, కార్యదర్శి పోలిశెట్టి ధనుంజయ, వీరితోపాటు మరికొందరు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దాక్షాయిని ఫుడ్ ప్రోడక్ట్ యాజమాన్యం జె వి రమణ, చలమారెడ్డి, తిరుపతిరావు ,గోపి, సురేందర్,రవి,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# అంతర్జాతీయ ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికైన ప్రసన్న కుమారి

**గరిడేపల్లి,అక్టోబర్ 05(ప్రజా జ్యోతి):**

గరిడేపల్లి మండలంలోని గడ్డిపల్లి తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ జె ప్రసన్న కుమారి అంతర్జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు.ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ లోని కడపలో ఉన్న గ్లోబల్ జ్ఞాన్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ తమ ఉపాధ్యాయ అవార్డుకు ప్రసన్నకుమారి ఎంపికయ్యారు. మొత్తం 1390 దరఖాస్తులు రాగా వాటి నుంచి తుది జాబితాకు 20 మంది ఉపాధ్యాయులను ఎంపిక చేశారు.వారిలో జ్యూరీ ఎంపిక చేసిన టాప్ 10 మంది ఉత్తమ ఉపాధ్యాయులలో డాక్టర్ జె ప్రసన్నకుమారి కూడా ఉండటం విశేషం.ఆమె అందించిన ఆవిష్కరణాత్మక బోధన విధానాలు, విద్య నాయకత్వం, విద్యార్థి కేంద్రీక అభ్యాసం పై కట్టుబాటు కారణంగా ఈ గుర్తింపు లభించినట్లు ఆమె వివరించారు. అవార్డు తెలంగాణ రాష్ట్రంలోని మోడల్ స్కూల్ లతో పాటు జిల్లా విద్య వర్గాలకు గర్వకారణమని పలువురు ఉపాధ్యాయులు తెలిపారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పలువురు డాక్టర్ జె ప్రసన్నకుమార్ కి అభినందనలు తెలిపారు.



# మరణం లోను మానత్వాన్ని చాటారు..





**నార్కట్ పల్లి, అక్టోబర్ 5( ప్రజా జ్యోతి):**

బావిలో పడి మరణించిన నల్లగొండ రిషిక్ (17) తల్లిదండ్రులు నల్లగొండ నాగరాజు స్వాతి తన కుమారుడి మరణం లోను మానవత్వం చాటారు. స్నేహితులంతా కలిసి ఓచోట గడిపేందుకు వెళ్లిన మరో క్షణంలోనే విషాదం చోటుచేసుకుని ఇద్దరు స్నేహితులు మరణించిన సంగతి తెలిసినదే, పుట్టెడు దుఃఖంలో ఉన్నటువంటి రిషిక్ తల్లిదండ్రులు తన కుమారుడు నేత్రాలను లైన్స్ క్లబ్ కు దానం చేశారు. తన కుమారుడి నేత్రాల ద్వారా మరొకరి చూపు రావాలని కోరుకున్నట్లు మీడియాకు తెలిపారు. కళ్ళతో ఈ ప్రపంచాన్ని చూస్తూ ఉంటే మేము సైతం ఎంతో సంతోషంగా ఉంటామన్నారు. అనంతరం పట్టణంలో నిర్వహించిన అంత్యక్రియల్లో మాజీ జెడ్పిటిసి సభ్యులు దూదిమెట్ల సతయ్య యాదవ్, జాల సైదులు మంజుల, మేడబోయిన రాంబాబు యాదవ్, జక్కల వెంకన్న, లింగాల రమేష్, ప్రజ్ఞా పురం కృష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరు పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు.

# సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించండి

**గుండాల అక్టోబర్ 05 (ప్రజా జ్యోతి) :**

సర్పంచ్,ఎంపిటిసి,జెడ్పిటిసి ఎన్నికల్లో సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం గుండాల మండల ప్రజలను కోరారు.ఆదివారం సిపిఎం గుండాల మండల కమిటీ సమావేశం బత్తిని బిక్షం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కల్లూరి మల్లేశం మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఇప్పటి వరకు సిపిఎం పార్టీ తరపున ప్రజా ప్రతినిధులుగా ప్రాతినిథ్యం వహించిన నాయకులు ఏలాంటి అవినీతికి తావులేకుండా సమగ్రాభివృద్ధి ధ్యేయంగా పనిచేశారని గుర్తు చేశారు. గుండాల మండలంలో మెరుగైన విద్య,24గంటల వైద్యం,రోడ్ల మరమ్మత్తులు, సాగునీరు,నిరంతరం గ్రామాల్లో ఉన్న రైతులు,వ్యవసాయ కూలీలు,వృత్తిదారులు,కార్మికుల పక్షాన వారి సమస్యల పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాలలో సిపిఎం కార్యకర్తలు ముందుండి పని చేశారని తెలిపారు.కాబట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో గుండాల మండల ప్రజలు డబ్బు,మద్యం,అమలు కాని హామీలకు మోసపోకుండా చెతన్యంతో ఆలోచించి నిరంతరం ప్రజల సమస్యలే ఎజెండాగా పని చేస్తున్న సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మద్దెపురం రాజు,మండల కార్యదర్శి పోతరబోయిన సత్యనారాయణ,యండి ఖలీల్, కొలిచెలిమ సైదులు పాల్గొన్నారు.

